సాక్షి నంద్యాల

సోమవారం । 25 । డిసెంబర్ । 2023




శనగల బసవన్నకు పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ ప్రాంగణం లోని శనగల బసవన్నగా పేరుపొందిన నందీశ్వ రునికి త్రయోదశి సందర్భంగా ఆదివారం విశేష పూజలు నిర్వహించారు.



భ్రామరీకి పల్లకీ సేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీ భ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆదివారం పల్లకీ సేవ నిర్వహించారు. పల్లకీలో ఉత్సవమూర్తు లను ఉంచి ఆలయ ప్రదక్షిణ చేశారు.



1.1 టీఎంసీల నీటి నిల్వ

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌లో ఆది వారం సాయంత్రం సమయానికి 1.110 టీఎం సీల నీరు నిల్వ ఉంది. కేసీ కాల్వకు 159 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

న్యూస్‌రీల్

పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- మంత్రులు బుగ్గన, గుమ్మనూరు

కర్నూలు(సెంట్రల్): క్రైస్తవులు క్రిస్మస్ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదివారం ఓ ప్రకట నలో తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషులపై ప్రేమ..నిస్సహాయుల పట్ల కరుణ..శత్రువులపై క్షమ..ఆకాశమంతటి సహ నం..అవధులులేని త్యాగం, శాంతియుత సహ జీవనం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవా ళికి క్రీస్తు ఇచ్చిన సందేశాలని పేర్కొన్నారు. క్రైస్త వులు ఏసు కృపకు పాత్రులు కావాలని, వచ్చే సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలన్నారు.

చౌడేశ్వరిదేవి ఆలయాభివృద్ధికి రూ.3 లక్షల విరాళం



ఆలయ ఈఓకు విరాళం అందజేస్తున్న దాతలు

బనగానపల్లె రూరల్: నందవరం గ్రామంలో వెల సిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి వైఎ స్సార్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పల్ల రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులు రూ.3 లక్షల విరాళాన్ని ఆలయ ఈఓ రామానుజన్‌కు ఆదివారం అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులకు ఈఓ, ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం అందజేసి సత్కరించారు.

క్లస్టర్ వర్సిటీలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు సిటీ: క్లస్టర్ యూనివర్సిటీ అనుబంధ ంగా ఉన్న సిల్వర్‌జూబ్లీ, కేవీఆర్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా భర్తీ చేయనున్నట్లు రిజిస్ట్రార్ శ్రీని వాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీపీజీ సెట్–2023లో అర్హత సాధించి ఇప్పటి వరకు అడ్మిషన్ తీసుకోని విద్యార్థులు ఈ నెల 26 నుంచి 29వ తేదీలోపు వర్సిటీ క్యాంపస్‌కి నేరుగా వచ్చి అడ్మిషన్ పొందవచ్చునని పేర్కొ న్నారు. పూర్తి వివరాలకు 9849793821, 7659955402, 7794942739, 9177916070 నంబర్లను సంప్రదించాలన్నారు.

పోలీసు స్పందన రద్దు

నంద్యాల టౌన్: క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఈనెల 25 తేదీ సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే పోలీసు స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా పోలీసు కార్యాలయానికి రావొద్దని తెలిపారు. వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగుతుందన్నారు.

కార్తీకమాస శివ దీక్ష విరమణ ప్రారంభం



ఇరుముడి సమర్పించి దీక్ష విరమణ చేస్తున్న మాలధారుడు

శ్రీశైలంటెంపుల్: కార్తీకమాసంలో శివదీక్ష చేపట్టిన భక్తులు ఆదివారం నుంచి శ్రీశైలంలో దీక్ష విరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో ఊరేగింపుగా శివదీక్షా శిబిరాలకు చేర్చారు. అనంతరం స్వామిఅ మ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షా శిబిరంలో హోమాగ్ని ప్రజ్వలింపజేసి, 'ఓం నమశ్శివాయ' ప్రణవ పంచాక్షరీనామస్మర ణతో శివదీక్షా విరమణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. శివదీక్షను స్వీకరించిన భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామివార్ల దర్శనం కల్పిస్తున్నారు. దీక్షా విరమణ కార్యక్రమం డిసెంబర్ 28వ తేదీ వరకు కొనసాగుతుంది.

నేటి నుంచి ఎల్లెల్సీకి నీటి సరఫరా బంద్

హొళగుంద: తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు సోమవారం నుంచి నీటి సరఫ రాను బోర్డు అధికారులు నిలిపివేయనున్నారు. అయినా రెండు, మూడు రోజులు కాలువలో ప్రవాహం కొన సాగనుంది. ఆదివారం హొళ గుంద వద్ద కాలువలో మూడు అడుగుల మేర నీటి ప్రవాహం నమోదైంది. తుంగభద్ర జలా శయంలో ప్రస్తుతం 10.654 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది.

పింఛను పండుగ!

జనవరి 1న 'కొత్త' శోభ

- ఏడాదికి రెండు సార్లు కొత్త పింఛన్ల మంజూరు
- ఇందుకు అనుగుణంగా దరఖాస్తుల పరిశీలనకు శ్రీకారం
- ఈ ఏడాది కొత్తగా 38,592 పింఛన్లు
- టీడీపీ హయాంలో పింఛన్లు 3,61,563 మాత్రమే
- ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పింఛన్లు 4,71,561
- రూ.40.27 కోట్ల నుంచి రూ.130.76 కోట్లకు చేరిన బడ్జెట్



కర్నూలు(అగ్రికల్చర్)/నంద్యాల (న్యూటౌన్): వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద మరోసారి కొత్త పిం ఛన్ల మంజూరుకు రంగం సిద్ధమైంది. వేలాది మంది అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, వివిధ వర్గాల వారి జీవితాలకు భరోసానిస్తూ కొత్త పింఛన్ల మంజూ రుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నవరత్నాల్లో భాగంగా ఏడాదికి రెండు సార్లు కొత్త పింఛన్లు మం జూరు చేయాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విధానప రమైన నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణం గా రాజకీయాలకు అతీతంగా కొత్త పింఛన్లు మం జూరు చేస్తుండటం విశేషం. కొత్త పింఛన్ల మం జూరు ప్రక్రియను జనవరి 1న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించను న్నారు. అదే రోజు నుంచి పాత వాటితో పాటు కొత్త పింఛన్ల పంపిణీ మొదలు కానుంది. ఇదిలాఉంటే ప్రస్తుతం రూ.2,750 ఉన్న పెన్షన్ కానుకను జనవరి 1 నుంచి రూ.3వేలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణ యించింది. కొత్త పింఛన్లను కూడ ఇదే మొత్తాన్ని అందించనుండటంతో అవ్వాతాతలు, ఇతర అన్ని వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఏడాదిలో 38,592 కొత్త పింఛన్లు

2023 సంవత్సరం జనవరి, సెప్టెంబర్ నెలల్లో ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసింది. జన వరిలో కర్నూలు జిల్లాకు 8,446, నంద్యాల జిల్లాకు 6,843 చొప్పున ఉమ్మడి జిల్లాకు 15,289 కొత్త పిం ఛన్లు వచ్చాయి. సెప్టెంబర్ నెలలో రెండు విడ తలుగా కర్నూలు జిల్లాకు 12,341, నంద్యాల జిల్లాకు 10,962 చొప్పున ఉమ్మడి జిల్లాకు 23,303 పింఛన్లు మంజూరయ్యాయి. టీడీపీ ప్రభుత్వంలో 2018 డిసెంబర్ నెలలో ఉమ్మడి జిల్లాలో 3,61,563 పింఛన్లు ఉండగా వీటికి పంపిణీ చేసిన నగదు రూ.40.27 కోట్లు మాత్రమే. వైఎస్ఆర్‌సీపీ ప్రభు త్వంలో 2023 సెప్టెంబర్ నెలలో పింఛన్ల సంఖ్య 4,71,561కి చేరుకుంది. టీడీపీ హయాంతో పోలిస్తే 1,09,998 పింఛన్లు పెరిగాయి. ప్రస్తుతం పింఛన్ల రూ.130.76 కోట్లు పంపిణీ చేస్తున్నారు.

రాజకీయాలకు అతీతం

టీడీపీ పాలనలో పింఛను పొందాలంటే ఓ ప్రహ సనమనే చెప్పాలి. ప్రత్యేకంగా కొత్త పింఛన్ల ఊసే ఉండేది కాదు. పింఛను పొందుతున్న వారిలో ఎవరైన మరణిస్తేనే కొత్త పింఛను మంజూరు చేసే వారు. అప్పుడు కూడా జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇచ్చుకోవాల్సిందే. అయితే వైఎస్ఆ ర్‌సీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా, రాజ కీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరవుతు న్నాయి. ఏడాదికి రెండుసార్లు కొత్త పింఛన్లు మం జూరు చేస్తుండటం విశేషం.


ప్రత్యేక టీంలతో వెరిఫికేషన్

కొత్త పింఛన్ల డేటా వెరిఫికేషన్ కోసం డీఆర్‌డీఏ–వైకేపి సూచనల ప్రకారం గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక టీంలు ఏర్పాట య్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మూడు, అర్బన్ ప్రాంతాల్లో ఆరు టీంలు ఏర్పాటు చేశారు. వెరిఫికే షన్ కోసం ప్రత్యేకంగా యాప్‌ను సిద్ధం చేశారు. దరఖాస్తుల వివరాలు గ్రామ, వార్డు సచివా లయాల శాఖ నుంచి డేటా నేరుగా ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్‌లకు చేరుతోంది. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు మంగళవారం నుంచి వెరిఫికేషన్‌కు శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియను నెలాఖరులోపు పూర్తి చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో 25 వేలకుపైగా కొత్త పింఛన్ల డేటా వెరిఫికేష న్‌కు వచ్చినట్లు తెలుస్తోంది.

వెరిఫికేషన్‌లో ఏమి చేస్తారంటే..

- కొత్త పింఛన్ల కోసం కొన్ని నెలల క్రితం దరఖాస్తులు అప్‌లోడ్ అయ్యాయి.
- అందువల్ల వెరిఫికేషన్‌లో దరఖాస్తుదారు బతికే ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలి స్తారు.
- గ్రామం/పట్టణంలో నివాసం ఉంటున్నారా... లేదా? పింఛను పొందడానికి అర్హతను తెలుసుకుంటారు.
- వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్ తప్పనిసరి.
- ఇతర పింఛన్లకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు.

మార్గదర్శకాలకు అనుగుణంగా వెరిఫికేషన్



గ్రామ, వార్డు సచివాలయా లకు కొత్త పింఛన్ల సమాచారం వచ్చింది. వీటికి సంబంధించి మార్గదర్శకాలకు అనుగుణం గా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసా గుతోంది. ఈ నెల 26లోపు వెరిఫికేషన్ పూర్తి చేయనున్నాం. రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా జనవరి 1న కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు.

– శ్రీధర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ, నంద్యాల జిల్లా

రైతుభరోసా నమోదుకు 30 వరకు గడువు

- కౌలు రైతులు, అటవీ భూసాగుదారులకు మరో అవకాశం
- అర్హులకు జనవరిలో మూడో విడతతో కలిపి పెట్టుబడి సాయం
- జిల్లా వ్యవసాయ శాఖాధికారి మోహనరావు



నంద్యాల(సెంట్రల్): వైఎస్సార్ రైతుభరోసా కింద పెట్టుబడి సాయం దక్కని కౌలుదారులతో పాటు అటవీ భూ సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శాచ్యురేషన్ పద్ధతిలో రైతుభరోసా సాయం అందించాలన్న లక్ష్యం మేరకు చర్యలు చేపట్టినట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి మోహనరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం రైతుభరోసా పోర్టల్‌లో ఈ నెల 30వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. వైఎ స్సార్ రైతుభరోసా కింద అర్హత కలిగిన భూ యజమా నులు, దేవదాయ, అటవీ భూసాగుదారులతో పాటు సెంటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గా లకు చెందిన కౌలుదారులకు ఏటా మూడు విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడిసాయం అందిస్తు న్నారు. జనవరిలో మూడో విడత సాయం పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడత సాయం పంపిణీ తర్వాత లాక్ అయిన ఈ పోర్టల్ లాగిన్‌ను ఈ నెల 18వ తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ల కోసం ఓపెన్ చేశారు. లాగిన్ ఐడీలు ఆర్బీకే సిబ్బంది నియంత్రణ లోనే ఉంటాయి. అర్హత ఉండి ఇంకా అవకాశం విని యోగించుకోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారు లు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు ఈ పథకంలో అర్హత సాధించటానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కౌలుదారులు సీసీఆర్సీతో పాటు ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా వివ రాలు, అటవీ భూమి సాగుచేసేవారు ఆర్వోఎఫ్ఆర్ పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో ఆర్బీకే పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి.

జగనన్న పాలనలో సామాజిక విప్లవం



వైఎస్సార్‌సీపీ నంద్యాల పట్టణ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవి, చిత్రంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా తదితరులు

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ కృషి
- ఈనెల 30న నంద్యాలలో సామాజిక సాధికార బస్సు యాత్ర
- యాత్రను జయప్రదం చేయాలని ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా పిలుపు

నంద్యాల: నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సామాజిక విప్లవంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం లభించిందని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశో ర్‌రెడ్డి అన్నారు. ఈనెల 30వ తేదీన నంద్యాల పట్టణం లోని గాంధీచౌక్‌లో సాయంత్రం నిర్వహించే సామా జిక బస్సుయాత్రను జయప్రదం చేసేందుకు ఆది వారం పట్టణంలోని తేజస్విని రెసిడెన్సీ హోటల్‌లో నం ద్యాల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమా వేశంలోఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబు న్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు మండల నాయకులు బెక్కెం రామసుబ్బారెడ్డి, ప్రహ్లాదరెడ్డి, పీపీ రాజశేఖర్‌రెడ్డి, నం ద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు సిద్దం శివరాం, పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల డైరెక్టర్లు, గ్రామ, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్‌లు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

- సమావేశంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలు తలెత్తుకుని జీవించేలా సీఎం జగన్ అండగా నిలిచా రన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సాగు తున్న వైఎస్సార్‌సీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉన్నత పదవులు దక్కాయన్నారు. పెత్తందారులు, పేదల మధ్య జరిగే యుద్ధంలో జగన్ పేదల కోసం నిలబడ్డారని, ఇప్పుడు అం దరూ జగన్ కోసం నిలబడే సమయం వచ్చిందన్నా రు. నంద్యాలలో జరిగే సామాజిక బస్సుయాత్రను అందరూ విజయవంతం చేయాలని కోరారు.
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో ఈనెల 30వ తేదీ నిర్వహించనున్న సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవం తానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. జగనన్న కోసం నేను సైతం అంటూ రాష్ట్రం లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కదం తొక్కుతున్నా రని సామాజిక సాధికార యాత్ర రూపంలో ప్రతి వర్గం జగనన్నకు అండగా నిలబడుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లో 99.05 శాతం హామీలు అమలు చేయడంతో పాటు అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గా ల ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. ఈ యాత్ర కేవ లం బస్సు యాత్ర కాదని మన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు చేసుకునే విజయ యాత్ర అన్నారు.
- ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లతో ఉన్నత చదవులు అందిం చిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. సీఎం జగన్ ఏకంగా మైనార్టీలను చేయి పట్టి అసెంబ్లీకి నడిపించారన్నారు. రాజ్యాధికారం ఒకరి చేతిలో కాకుండా ప్రతి వర్గానికి, కులానికి పంచిన నేతగా సీఎం జగన్ చరిత్రలో మిగులుతారని పేర్కొన్నారు.
- మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాలను లంచాలు వివక్ష లేని పాలనతో పేదల గడప వద్దకే ప్రభుత్వాన్ని చేర్చారన్నారు. రైతులు గతంలో విత్తనాల కోసం యుద్ధాలు చేసే పరిస్థితి ఉంటే మన ప్రభుత్వం సీఎం జగన్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నాటే సమయం నుంచి కల్లంలో దాన్యం అమ్మే వరకు తోడుగా నిలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పాలించి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు నిజమైన రాజ్యాధికారం అందించారన్నారు.



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



హ్యాపీ హ్యాపీ క్రిస్మస్

హ్యాపీ.. హ్యాపీ క్రిస్మస్.. మెర్రీ మెర్రీ క్రిస్మస్ అంటూ.. నంద్యాల జిల్లాలో క్రిస్మస్ సంబరాలు షురూ అయ్యాయి. రంగురంగుల విద్యుత్‌దీపాలతో చర్చిలను ముస్తాబు చేశారు. ఏసు జననం తెలిపేలా పశువుల పాకను రూపొందించారు. క్రైస్తవులు ఇళ్ల ముందు క్రిస్మస్ ట్రీ, స్టార్లను ఏర్పాటు చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ వేడుకల సందడి మొదలైంది. చర్చిలలో ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఏసు రాకను స్వాగతిస్తూ క్రైస్తవులు గీతాలు ఆలపించి ప్రార్థనలు చేశారు.

– నంద్యాల (న్యూటౌన్)

సంక్షేమ బావుటా



చేనేతలకు అండగా నిలిచారు

మూలన పడిన చేనేత పరిశ్రమను ప్రభుత్వం ఆదుకుం టోంది. మా గ్రామంలో ఇంతకు ముందు 75 కుటుంబాలు మగ్గాలపై ఆధారపడి జీవనం సాగిం చేవి. అయితే ప్రభుత్వ ప్రోత్సాహం లేక చాలా మంది కార్మికులు పొలం పనులకు వెళ్తున్నారు. అయితే జగనన్న సీఎం అయినాక మగ్గం నేస్తున్న ఏడు కుటుంబాలకు ఏటా రూ. 24 వేలను అకౌం ట్‌లో వేస్తూ ఆదుకుంటున్నారు. మాకు అది ఎంతో ఉప యోగపడుతుంది. ఆ డబ్బులతో ముడి సరు కులు కొంటున్నాం. నేసిన చీరెలు, దావతులను మార్కెట్‌లో అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాం.



పేదలను ఆదుకునే ప్రభుత్వానికి జనం ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి.

– రామేశ్వరి, యర్రగుంట్ల, శిరివెళ్ల మండలం

పేదలు జగనన్న వైపే

మాకు రెండెకరాల పొలం ఉంది. నేను, నా భర్త హుసేనయ్య వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకొంటూ ఇద్దరు బిడ్డలు, కుమారునికి వివాహం చేశాం. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు సక్రమంగా పండకపోవటంతో పాటు పెట్టుబడులు పెరగడం, వయస్సు పైబడటంతో వ్యవసాయ పనులకు వెళ్లలేకపోతున్నాం. ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డి మమ్మల్ని ఎంతో ఆదుకున్నారు. రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, పొదుపు రుణ మాఫీ, పావలావడ్డీ, వైఎస్సార్ చేదోడు వంటి సం క్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఇంటి వద్ద కిరాణం కొట్టు ఏర్పాటు చేసుకొన్నాం. ఇప్పుడు ఇంటి పట్టునే ఉంటూ కొట్టు నడుపుతూ జీవిస్తున్నాం. ఖర్చులన్నీ పోను రోజుకు రూ.300



కూలి గిట్టుబాటు అవుతుంది. మాలాంటి పేదలకు ప్రభుత్వం ఎంతో మేలు చేస్తోంది. సంక్షేమ పథకా లన్నీ నేరుగా ఇంటికొస్తున్నాయి. గతంలో ఏ ప్రభుత్వం ఇలా చేయలేదు. పేదలు ఎప్పుడూ జగనన్నే వెంటే ఉంటారు.

– వరలక్ష్మమ్మ, మండ్లెం, జూపాడుబంగ్లా

ఈ – కామర్స్, డిజిటల్ పేమెంట్‌పై అవగాహన అవసరం

- జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

నంద్యాల: వినియోగదారులకు ఈ – కామర్స్, డిజి టల్ వర్తకంపై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచిం చారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవ సం దర్భంగా ఈ – కామర్స్, డిజిటల్ వర్తకకంలో విని యోగదారుల రక్షణ అంశంపై నిర్వహించిన కార్యక్ర మానికి జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వినియోగదారులు తాము కొన్న వస్తువులపై నాణ్యత, ధర, వారంటీ తదితర అంశాలపై పూర్తి అవగాహన పొంది ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఈ – కామర్స్, డిజిటల్ పేమెంట్ లపై కూడా అవగాహన పొంది నష్టపోకుండా జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. మోసపూరిత వ్యాపారస్తు లకు అడ్డుకట్ట వేసే వినియోగదారుల చట్టం గురిం చి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ప్రతి వినియోగ దారుడు భద్రతా హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, విద్యను పొందే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, సమాచారం పొందే హక్కుపై సంపూర్ణ అవగాహన పొంది ఉండాల న్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఈ ఏడాది అక్టోబర్ 18 నుంచి డిసెంబర్ 24 వరకు ప్రత్యేక వారోత్సవాలు నిర్వహించామన్నారు. విద్యాసం స్థలు, కళాశాలలు, హైస్కూల్ విద్యార్థులకు వ్యాసర చన, వక్తృత్వ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా వివిధ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేత లకు ప్రశంసా పత్రాలు, బహుమతులను జేసీ అంద జేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధి కారి, స్టేట్ టాక్స్ కమర్షియల్ టాక్స్ జాయింట్ కమి షనర్, ఫుడ్ సేఫ్టీ అధికారి, ప్రజా రవాణా శాఖ అధికారి, జిల్లా వినియోగదారుల అధ్యక్షులు అమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహిళ ఆత్మహత్య


లక్ష్మీ మృతదేహం

బనగానపల్లె రూరల్: బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న సోమిశెట్టి మదన అలియాస్ లక్ష్మి(31) ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ రామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అవుకు మండలం కొత్త చెర్లోపల్లె గ్రామానికి చెందిన లక్ష్మి గత 12 ఏళ్ల నుంచి భర్తకు దూరంగా ఉంటూ బనగానపల్లెలో నివాసం ఉంటోంది. గొండా పనికి వెళ్తూ జీవనం సాగించేంది. కాగా మద్యానికి బానిసైన మహిళ జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మృతురాలు భర్త ఏడాది క్రితం మృతి చెందాడు. వీరి కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థిపై తేనెటీగల దాడి


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందీప్

చాగలమర్రి: బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థి సందీప్‌పై తేనేటీగలు దాడి చేశాయి. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఇంటి వెనుక ఉన్న కల్లంలో ఆడుకుంటుండగా ఒక్కసారిగా తేనేటీగలు దాడి చేశాయి. దీంతో సందీప్ తీవ్రంగా గాయపడగా వెంటనే చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

బీటెక్ విద్యార్థి బలవన్మరణం


మృతిచెందిన కరణ్

ఆదోనిఅర్బన్: పట్టణంలోని కొడలిపేటకు చెందిన బీటెక్ విద్యార్థి కరణ్(23) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. త్రీటౌన్ సీఐ నరసింహరాజు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణం ఆలూరు రోడ్డులోని భీమా కళాశాలలో కరణ్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇంటి ఎదురుగా ఉన్న ఓ నర్సును అప్పుడప్పుడు ప్రైవేట్‌ఆస్పత్రిలో వదిలిపెట్టేవాడు. ఆదివారం ఆలస్యమైందని, తనను వదిలిపెట్టాలని ఆమె ఇంటి తలుపులు తట్టింది. ఇంటి తలుపులు తెరవకపోవడంతో కిటికీలోంచి చూస్తే కరణ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో వెంటనే స్థానికులు, పోలీస్‌స్టేషన్‌కు ఆమె ఫిర్యాదు చేసింది. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని ఉంచినట్లు చెప్పారు. కరణ్ తల్లి లక్ష్మి, సోదరుడు ముంబైకి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదన్నారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

కర్నూలు: పాత కల్లూరులోని జానకి నగర్‌లో నివాసముంటున్న వడ్డె హారతి (42) హైదరాబాదు – బెంగుళూరు 44వ జాతీయ రహదారి పక్కన (క్రిష్ణానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో) అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈమెకు కూతురు భవాని, కుమారుడు సాయిపవన్ సంతానం. వీరిద్దరికీ పెళ్లిళ్లు అయ్యాయి. కూతురు హైదరాబాదులో ఉండగా కుమారుడు వేరుగా కాపురం ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతురాలి భర్త రెండు సంవత్సరాల క్రితం పచ్చ కామెర్ల వ్యాధితో మృతి చెందడం వల్ల జానకి నగర్‌లోని ఓ కొట్టంలో ఒంటరిగా నివసిస్తోంది. రెండేళ్లుగా మతిస్థిమితం లేక రోడ్ల వెంట తిరుగుతుండేదని, బయట ఎక్కడైనా కనిపిస్తే కొట్టం దగ్గరికి తీసుకెళ్లి వదిలేవాడనని, అయితే క్రిష్ణానగర్ బ్రిడ్జి వద్ద తన తల్లి రోడ్డు ప్రమాదం వల్ల మృతిచెంది ఉండవచ్చునని కుమారుడు సాయిపవన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ కేంద్రానికి తరలించారు. నాల్గవ పట్టణ పోలీసులు అనుమానాస్పద స్థితి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైరిస్క్.. లేదిక!

- హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ
- గర్భిణిగా నమోదైనప్పటి నుంచి ప్రసవం వరకు దత్తత
- మూడు రోజుల ముందుగానే ప్రభుత్వాసుపత్రిలో అడ్మిషన్
- సుఖప్రసవం అయ్యేలా చర్యలు
- జిల్లాలో తగ్గిన మాతృ మరణాలు


కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రసూతి విభాగానికి వచ్చిన గర్భిణులు(ఫైల్)

కర్నూలు(హాస్పిటల్): పెళ్లైన ప్రతి మహిళా బిడ్డను కనాలని, తను కూడా అమ్మా అని పిలిపించుకోవాలని ఆశపడుతుంది. ఈ మేరకు గర్భవతి అయినప్పటి నుంచి ప్రసవం అయ్యేంత వరకు పుట్టబోయే బిడ్డ కోసం ఎదురుచూస్తుంది. అయితే పలు రకాల కారణాల వల్ల కొందరు తల్లులు తమ బిడ్డను చూడకముందే కన్నుమూస్తున్నారు. వీటిని నియంత్రించేందుకు అనేక దశాబ్దాలుగా అటు ప్రభుత్వం, ఇటు అధికారులు కృషి చేస్తూనే ఉన్నా సరైన ఫలితం రావడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాతృమరణాలు జరగకూడదన్న దృఢసంకల్పం తీసుకుని చర్యలు చేపట్టడంతో మరణాలకు ముకుతాడు పడింది. నాలుగేళ్లుగా జిల్లాలో మాతృమరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.

ప్రసవాలకూ 'ఆరోగ్యశ్రీ'

జిల్లాలో 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 40 అర్బన్ హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా ఆసుపత్రులు, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఉన్నాయి. అర్బన్ హెల్త్ సెంటర్లు మినహా మిగిలిన అన్ని ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. గర్భిణి అయిన ప్రతి మహిళా ఆసుపత్రిలోనే ప్రసవించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నింటిలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఫలితంగా ఇంటి వద్ద ప్రసవాలు తగ్గిపోయాయి. ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వెళ్లి ప్రసవం చేసుకుని మరీ వస్తున్నారు. ఈ మేరకు మహిళ ఆసుపత్రికి వెళ్లేందుకు 108 అంబులెన్స్, ఆసుపత్రిలో ప్రసవించి ఇంటికి డిశ్చార్జ్ రావడానికి 102(తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్) వాహనంలో ఉచితంగా తీసుకెళ్లి తీసుకొస్తున్నారు. ఆసుపత్రిలో ప్రసవించినందుకు గాను ఆ మహిళ బ్యాంకు ఖాతాలో ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కింద రూ.6వేలను వేస్తున్నారు. ఆరోగ్యశ్రీలో ఉచితంగా ప్రసవం చేయడమే గాక ఆమె ఇంట్లో విశ్రాంతి తీసుకునే సమయంలో రూ.3వేలకు పైగా మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో వేస్తున్నారు. ఈ మొత్తాన్ని బాలింతగా ఉన్న సమయంలో ఆమె పౌష్టికాహారం తీసుకునేందుకు ఉపయోగపడుతోంది.

పెరిగిన పర్యవేక్షణ

క్షేత్రస్థాయిలో గర్భిణులపై పర్యవేక్షణ పెరిగింది. ఎవ్వరైనా మహిళ గర్భవతి అయిన వెంటనే స్థానిక ఏఎన్ఎంలు సందర్శించి ఏఎన్ఎం యాప్‌లో నమోదు చేయించి రిజిస్టర్ చేస్తారు. అప్పటి నుంచి ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు ఐరన్ ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రలు ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి స్కానింగ్ చేయించి అవసరమైన పరీక్షలు చేయించి జాగ్రత్తలు చెప్పిస్తున్నారు. ఆమె సుఖప్రసవం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రక్తహీనత, అధిక బీపీ, మధుమేహం, థైరాయిడ్ వంటి సమస్యలున్న హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నారు. ఫలితంగా ఆశించిన ఫలితాలు రావడంతో జిల్లాలో మాతృమరణాలు తగ్గుముఖం పట్టాయి.

నిరంతరం పరీక్షలు

మహిళ 12 వారాల గర్భం దాల్చిన వెంటనే యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ఆమెను ఏఎన్ఎంలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి నెలా 9వ తేదీన జరిగే ప్రధాన మంత్రి మాతృవందన యోజన అనే కార్యక్రమాన్ని ప్రతి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఇందులో గర్భవతులకు అన్ని పరీక్షలు నిర్వహించి మాతాశిశు సంరక్షణ కార్డులో వివరాలు నమోదు చేస్తున్నారు. గర్భిణుల్లో రక్తహీనత ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు గర్భం దాల్చిన వెంటనే వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తున్నారు. తీవ్ర రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఎక్కిస్తున్నారు. 7శాతం లోపు ఉంటే వారికి రక్తం ఎక్కించి ప్రసవ సమయంలో ఇబ్బంది గాకుండా చూసుకుంటున్నారు.

ప్రత్యేక శ్రద్ధ

ప్రతి నెలా గర్భవతికి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత, హైబీపీ లేకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. హైరిస్క్ గర్భిణిగా గుర్తించిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. వారిని ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ దత్తత తీసుకుని సంరక్షిస్తున్నారు. ఆశా, ఆరోగ్య కార్యకర్త పర్యవేక్షణలో ఆమెను పర్యవేక్షిస్తూ ప్రసవ తేదీకి వారం ముందుగానే ఆసుపత్రిలో చేర్పించి వైద్యుల పర్యవేక్షణలో సుఖప్రసవం అయ్యేలా చూస్తున్నారు. ఈ మేరకు గర్భవతుల కుటుంబీకులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు.

తగ్గిన మాతృమరణాలు

గతంతో పోలిస్తే జిల్లాలో మాతృమరణాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ప్రతి లక్ష మంది గర్భిణుల్లో మరణించిన గర్భవతులు, ప్రసవించిన గర్భవతులను భాగించి మెటర్నల్ మోర్టాలిటీ రేట్‌ను నిర్ణయిస్తారు. ఈమేరకు జిల్లాలో లక్షకు 2018–2019లో 69, 2019–2020లో 76, 2020–2021లో 45, 2021–2022లో 55, 2022–2023లో 27, 2023–2024లో 26 మాతృ మరణాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

ప్రతి నెలా మాతృమరణాలపై సమీక్ష



మాతృమరణాలపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నాం. ఏ పీహెచ్‌సీ పరిధిలోనైనా మాతృమరణం జరిగితే వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. నిర్లక్ష్యం ఉంటే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాం. సమస్య ఉన్న వారిని ముందుగానే ఆసుపత్రిలో చేర్పించి సుఖప్రసవం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

–డాక్టర్ బి. రామగిడ్డయ్య, డీఎంహెచ్‌వో, కర్నూలు

గరుడ వాహనంపై మద్దిలేటి స్వామి విహారం


గరుడ వాహన సేవ నిర్వహిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని చివరి రోజున ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత మద్దిలేటి నరసింహస్వామిని గరుడ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాల మధ్య గరుడ వాహన సేవ కనుల పండువగా సాగింది. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు వేదపండితులు కల్యాణ చక్రవర్తి, జ్వాలా చక్రవర్తి అర్చకులు మద్దిలేటిస్వామి, పాలక మండలి సభ్యులు లక్ష్మీనాయుడు, ఈశ్వర్‌రెడ్డి, హనుమంత్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సేవలో..


కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ఉమ, కుటుంబ సభ్యులు

మహానంది: మహానంది క్షేత్రంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ఉమ, కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు, పండితులు వారికి స్వాగతం పలికారు. ఈ మేరకు వారు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం స్థానిక అలంకారం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించారు.

చిన్నారులకు ఆశ్రయం

నంద్యాల(అర్బన్): ఓ మహిళ తన ముగ్గురు చిన్నారులతో కలసి భిక్షాటన చేస్తుండగా విద్యాశాఖ అధికారులు గుర్తించి పట్టణ సమీపంలోని నందమూరినగర్‌లో ఉన్న స్టార్ సొసైటీ నిర్వాహకులకు అప్పగించారు. పట్టణంలోని అయ్యప్పస్వామి గుడి వద్ద ఓ మహిళ భిక్షాటన చేస్తూ బిడ్డలతో కూడా అదే వృత్తిని చేయిస్తుండటంతో పాణ్యం మండలం ఎంఈఓ కోటయ్య గమనించాడు. మహిళను విచారించగా తనది డోన్ పట్టణమని, పిల్లలను పోషించుకోలేక భిక్షాటన చేస్తున్నట్లు చెప్పింది. ఆరోగ్యం బాగా లేక పిల్లలు సైతం భిక్షమెత్తుతున్నారని వివరించారు. ఎంఈఓ కోటయ్య విషయాన్ని డీఈఓ సుధాకర్‌రెడ్డికి తెలపగా వెంటనే స్పందించిన అధికారులు స్టార్ సొసైటీ నిర్వాహకులకు చిన్నారులను విద్యాలయంలో చేర్చుకోవాలని సూచించారు. సొసైటీ నిర్వాహకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పిల్లలను నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆవస్య విద్యాలయంలో చేర్చుకొని ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా అధికారులకు చిన్నారుల తల్లి కృతజ్ఞతలు తెలిపింది.


అయ్యప్ప స్వామి గుడి వద్ద చిన్నారుల తల్లితో ఎంఈఓ కోటయ్య, సుబ్బరాయుడు

ఐక్యతతోనే హక్కుల సాధన


చేతులు ఎత్తి సంఘీభావం తెలుపుతున్న కురువ సంఘాల నేతలు


ఆలూరులో జరిగిన సింహగర్జనకు హాజరైన కురువ కులస్తులు

- కురువ మహా సింహగర్జనలో నేతలు

ఆలూరు: ఐక్యంగా ఉంటే హక్కులు సాధించుకోవచ్చని కురవ సంఘాల నేతలు అన్నారు. ఆదివారం ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కురువ మహా సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రి ప్రకాష్, మాజీ ఎంపీ విరూపాక్షప్ప, కురువ సంఘం కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు ఈరన్న, ఏపీ కరువ కార్పొరేషన్ ఖాదీ బోర్డు చైర్ పర్సన్ డాక్టర్ భాగ్యమ్మ, మాజీ చైర్ పర్సన్ సవితమ్మ, కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బొజ్జమ్మ, గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ డైరెక్టర్ శివబాల, పంచలింగాల నాగరాజ్, తెలుగు రాష్ట్రాలకు చెందిన కురువ సంఘం నాయకులు తిమ్మప్ప, దండు జయచంద్ర, రంగన్న, లక్ష్మీప్రసాదు, గడ్డం రామకృష్ణ, సుంకన్న బత్తిన లక్ష్మీనారాయణ , ప్రజానాట్యమండలి నాయకురాలు విమలక్క తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొరవయ్య , దానప్ప, గడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇవ్వాలన్నారు. మాదాసి/ మాదారి కురువ కులస్తులకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. గొర్రెలు, మేకల పెంకందారులకు వయోపరిమితి లేకుండా బీమా పథకం కింద రూ.10 లక్షలు వర్తింపజేయాలన్నారు. జీవో 53ను అమలు చేసి, తమను గుర్తించే రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతామన్నారు. సభ ప్రారంభానికి ముందు స్థానిక శ్రీరాములు దేవాలయం నుంచి ఊరేగింపుగా డిగ్రీ కళాశాల సభా ప్రాంగణం వరకు బీరప్ప దేవ్వళ్లతో డోళ్లు వాయించుకుంటూ కరువ కులస్తులు భారీగా వచ్చారు. పత్తికొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయరాం, పారిశ్రామికవేత్త లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, దేవేంద్రప్ప కమ్మరచేడు దేవేంద్ర, దర్గన్న, కర్నూలు కార్పొరేటర్ పరమేష్, జయచంద్ర, లింగమూర్తి, కిరణ్, రామోహన్, మొలగవెల్లి హనుమప్ప, బసప్ప, సర్పంచ్‌లు శ్రీధర్, గర్జన్న, రమేష్ రంగయ్య, రాజ్, గిరి , వీరేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో కలశాలతో చిన్నారులు

అలరించిన అష్టావధానం


అష్టావధాన కార్యక్రమంలో సభ్యులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ఆదివారం ఏలూరు వారి అవధాన సురభి– అవధాన కోకిల డాక్టర్ బులుసు అపర్ణ మహిళా అష్టావధానం కార్యక్రమం భక్తులను అలరించింది. ఈఓ డి.పెద్దిరాజు, అర్చకులు, అధికారులు జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరికి సుజాత, సమస్యకు అన్నపూర్ణ, దత్త పదికి రాణి సీతారామలక్ష్మీ, వర్ణనకు అంగర మానసలు వ్యవహరించారు. అలాగే వ్యస్తాక్షరికి ఝాన్సీ, ఆశువుకు నాగపద్మమీనాక్షి, ఘంటావధానములకు తంగిరాల ఉదయ చంద్రిక, అప్రమత్తపు ప్రసంగాన్ని గంటి బాలత్రిపురసుందరిలు పృచ్ఛకులుగా వ్యవహరించారు.

మళ్లీ ట్రాఫిక్‌జాం


రహదారిపై ఇరువైపులా నిలిచిన వాహనాలు

శ్రీశైలం: శ్రీశైలం క్షేత్ర పరిధిలో తరచూ ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుండటంతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు, దేవస్థానం సిబ్బంది విఫలమవుతున్నారు. వారాంతపు రోజులు, క్రిస్మస్ సెలవు రోజులు కలిసిరావడంతో శ్రీశైలానికి భక్తుల రద్దీ పెరిగింది. వందల కొద్ది వాహనాల్లో భక్తులు తరలిరావడంతో ఆదివారం మళ్లీ ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. సుమారు 6.కిమీ మేర ఔటరింగ్‌రోడ్డు నుంచి టోల్‌గేట్‌కు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. మరో వైపు టోల్‌గేట్ నుంచి 5 కి.మీ మేర ముఖద్వారం వరకు ఇదే సమస్య ఎదురైంది. శ్రీశైలం నుంచి తిరుగుప్రయాణమైన భక్తులు సాక్షిగణపతి, హఠకేశ్వరం వద్ద రహదారి పక్కన వాహనాలు నిలపడంతోనే తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందనే విమర్శలు ఉన్నాయి. మరో వైపు గణేష్ సదన్ వసతి గృహం ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలంలో ఉన్న వాహనాలు కూడా అవుటరింగ్ రోడ్డువైపే తరలించడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. భక్తుల రద్దీ మేరకు పోలీస్ సిబ్బంది లేకపోవడం వలన ట్రాఫిక్ నియంత్రణకు 4 గంటలకు పైగా సమయం పట్టింది. అవుటర్‌రింగ్ రోడ్డు దాటి టోల్ గేట్‌కు వెళ్లడానికే 2 గంటల సమయం పట్టగా, అక్కడ నుంచి ముఖద్వారం వెళ్లడానికి రెండు గంటలు వ్యవధి పట్టడంతో వాహనదారులు అటు ముందుకు వెళ్లలేక అవస్థలు పడ్డారు. రద్దీ రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

20న కర్నూలులో వాల్మీకుల యువ గర్జన


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంఘాల నాయకులు

కర్నూలు(అర్బన్): రాష్ట్రంలోని వాల్మీకులకు ఎస్‌టీ రిజర్వేషన్ పునరుద్ధరణే ధ్యేయంగా జనవరి 20వ తేదీన కర్నూలులో వాల్మీకి యువ గర్జనను నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘాల నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకులందరూ హలో వాల్మీకి ఛలో కర్నూలు అనే నినాదంతో యువ గర్జనకు కదలి రావాలని కోరారు. ఆదివారం స్థానిక వాల్మీకి/ బోయ సంస్థ కార్యాలయంలో వివిధ వాల్మీకి సంఘాల నాయకులు సమావేశమై యువ గర్జనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు కుబేరస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామని చెప్పి, అనంతరం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్టీ సాధన కోసం వాల్మీకి యువ గర్జనకు శ్రీకారం చుట్టామన్నారు. సమావేశంలో భారతీయ వాల్మీకి సేన జాతీయ అధ్యక్షులు తలారి మద్దిలేటి, రేణుక ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు, సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణనాయుడు, యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మురికి కాలువలో పడి వృద్ధుడి మృతి

డోన్ టౌన్: పట్టణంలోని తారకరామనగర్ మద్యం దుకాణం సమీపంలో మురికి కాలువలో పడి బుడగ జంగాల కాలనీకి చెందిన మద్దిలేటి (65) మృతి చెందాడు. ఆదివారం ఉదయం మురికి కాలువలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు మున్సిపల్ సిబ్బంది సహకారంతో మృతదేహాన్ని బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి కల్వర్టు మీద నిద్రపోయిన మద్దిలేటి నిద్రమత్తులో మురికికాల్వలో పడటంతో ఊపిరాడక మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు భార్యలు, ఏడుగురు సంతానం ఉన్నారు. పెద్ద భార్య పెద్దక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



ఎల్లెల్సీలో పడి..

ఎమ్మిగనూరురూరల్: తుంగభద్ర దిగువ కాలువ(ఎల్లెల్సీ)లో పడి పెద్ద ఈరన్న(60) అనే వృద్ధుడు మృతి చెందాడు. మండల పరిధిలోని కలుగోట్ల గ్రామానికి చెందిన ఈయన ఆదివారం సాయంత్రం కటింగ్ చేయించుకుని స్నానం చేసేందుకు ఆదోని రోడ్డులోని ఎల్లెల్సీ దగ్గరకు వెళ్లాడు. కాలువ దగ్గర ఉన్న మెట్ల దగ్గర కూర్చొని స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు పడిపోయాడు. కాలువలో కొట్టుకుపోతుండగా అక్కడ ఉన్నవారు గుర్తించి తాడువేసి పైకి లాగారు. కొన ఊపిరితో ఉన్న వ్యక్తిని బయటకు తీసి ప్రభుత్వాసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు క్రిస్మస్ వేడుకల్లో ఉండగా ఇంటి పెద్ద మృతి చెందటంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.


శ్రీమఠం కారిడార్‌లో భక్తజన సందోహం

శ్రీమఠానికి పోటెత్తిన భక్తులు

మంత్రాలయం: శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి, సెలవులు కలిసి రావడంతో ఆదివారం 30 వేలకు పైగా భక్తులు తరలివచ్చారు. శ్రీమఠం ప్రధాన కారిడార్, నదితీర కారిడార్‌లు భక్త జన సందోహంతో కిటకిటలాడాయి. రాఘవేంద్రుల మూలబృందావన దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. పరిమళ ప్రసాదం, అన్నపూర్ణ భోజన శాల, పంచామృత కౌంటర్లు కిక్కిరిశాయి. మంత్రాలయం పురవీధుల్లో వాహనాల రద్దీ కనిపించింది. వేలాదిగా భక్తులు తరలిరావడంతో వ్యాపార దుకాణాలు, లాడ్జీలు , ప్రైవేట్ హోటళ్లు కళకళలాడాయి. మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాస రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతిఆచార్, ధార్మిక సహాయక అధికారి వ్యాసరాజాచార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.